వారణాసి శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి కధలు కబుర్లు సంగతులు



15 .పుట్టుకతోపాటు వచ్చే పిచ్చి 12-12-22 మరల 13-02-26

ఒకాయన, ఎన్నో కష్ట మైన పైరవీలు చేసి, ప్రభుత్వం వారినుండి ఫది కోట్ల పైగా విలువైన సప్లై పనులు దక్కించుకున్నాడు . ఈ వార్త తెలిసినాక ఆయన అప్పటి దాకా పడిన శారీక, మానసిక శ్రమ తాలూకూ వత్తిడులు అన్నీ తొలగి పోయి . మనసు రిలాక్స్ ఐ నిద్రముంచుకొని వచ్చింది. సోఫాలో కూచున్న వాడు కూర్చున్నట్లు గానే నిద్రలోకి జారుకున్నాడు .

ఆ నిద్రలో ఆయనకుఒక కల వచ్చింది . అందులో ఆయన దాహంతో పరితపిస్తూ నీరు ఎక్కడ దొరుకుతుందా ? అని వెతుకుతూ ఒక ఎడారిలో తిరుగుతున్నాడు . ఈ కల కల్పించిన వారి యొక్క ఉద్దేశ్యము ఏమై ఉంటుంది ? అని ఆలోచిస్తే - ఆయన్ని నిద్ర లేపి నీరు తాగేట్లు చేయటం ఐ వుండివుంటుంది . కానీ అయన శరీరము అప్పటి వరకూ తాను పడిన శ్రమనుండి తనకు దొరికిన విశ్రాంతిని భంగం చేసుకో దలుచుకో లేదు . కాబట్టి ఈయన్ని మెలకువలో కి రాలేదు .
ఈయన తన కలలోనే , అదే ఎడారి లో తిరుగుతూ - ఒక ఎండమావి వెంబటే పడ్డాడు .ఎండమావి అనేకసార్లు దూరం జరిగీ జరిగీ చివరికి ఈ యన్ను నిజంగా నీరున్న ఒక సన్నని నీటి చెలమ వద్దకు తీసుకో వెళ్ళింది . ఈ యన ఆ చల్లని నీటిని కడుపారా తాగాడు . తాగినాక నీటిని పరిశీలించగా . స్వచ్చమైన ఆ తేట నీటి అడుగున కంకర రాళ్లంతబంగారపు రాళ్లు కనపడ్డాయి . నీరు కనపడిన సంతోషంతో వున్న ఆయనకు బంగారం అంత మీరా గా కనపడలేదు . కానీ ఏదో ఆసక్తి కొద్దీ - బంగారం కదా అని ముద్దు వచ్చి రొండు రాళ్ళూ తీసి జేబీలో వేసుకున్నాడు ..

" ఏమండీ రాత్రి ఎప్పుడో ఫది కి అనగా పడుకున్నారు . ఇప్పుడు మధ్యాన్నపు భోజనాల వేళా అయ్యింది . లేవండీ" అని చెప్పి ఆయనభార్య ఆయన్ను బలవంతంగా నిద్రలేపి భోజనాని కి తీసుకెళ్లింది .

ఆయన తన కలనంతా భార్యకు వివరించి - చివర్లో జోబీ తడుముకున్నాడు . అందులోనుండి రెండు చిన్న,చిన్న రాళ్లు చింత పిక్కల అంతటి చిన్న బంగారు రాళ్లు బయటికి తీసాడు .మీరు ఊహించినట్లు గా అవి అవో ఇవో ఏవో కాదు. నిజంగా బంగారపు రాళ్లు ఏ .

ఆరాళ్ళను అరచేతిలో పెట్టుకుని చూసిన నాటి నుంచి అయన పిచ్చి వాడై పోయాడు . తిరిగి మామూలు మనిషి కాలేదు. " నేను చాలా తెలివి తక్కువ శుంఠను. పాంటు కు నాలుగు జేబులు వున్నవి . చొక్కాకి రెండు జేబులు వున్నవి . వీటి అన్నింటి నిండా ఆ నీటిలోని రాళ్లను నింపుకో ని వచ్చి వుండాల్సింది . రెండింటితో ఎందుకు సరిపెట్టుకున్నాను ? '. అన్న ఆలోచన తో అయన మతి కోల్పోయాడు .

ఎండమావిలోని బంగారము నిజమైనపుడు - ఆ కలలోని ఎండమావి . అందులో పారుతున్న నీరు, అన్నీ కూడా నిజమే కదా ? ఆ భగవంతుడే పూనుకొని ఇన్ని నీళ్లు ఏర్పాటు చేసి నాచే త తాగించాడు . నేను నిద్రలేస్తూ నే నీటికోసం అడగకపోవటమే నేను ఆ దేముడు ఆఫర్ చేసిన న ఆ నీరు తాగిన దానికి సాక్ష్యము ."ఇట్లాటి అదృష్టము ఎందరికి పడుతుంది ? అని ఆలోచించలేక పోయాడు . అంటే జరిగిన న దానితో సంతృప్తి పడి అందులో సంతోషం వెతుక్కో లేక అయన పిచ్చి వాడు అయినాడు
అసంతృప్తి ఏ మానవులకు పుట్టుకతో పాటు వచ్చే పిచ్చి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

14. దంతాల వేదాంతం **08-02-26**

ఒక రాజస్థానీ వాడు ఎడారికుండా పోతూ వున్నాడు . వా డికి ఇసుకలో సగం కూరుకొని పోయిన పుర్రె కనపడింది .అప్పుడు అతనీలో ని వేదాంతం పొంగి పొరలి తనను తానూ ఇట్లా ప్రశ్నించుకున్నాడు .

ఎప్పుడూ – అన్ని పళ్ళతోనూ వున్నా పుర్రెలను మాత్రమే చూస్తాం . బోసి నోటి పుర్రెలు ఉండవా ? . మనిషి నశించిపోయినాక కూడా దంతాలు నశించి పోవు కాబట్టి బోసినోటి పుర్రెలు వుండవా ? మనిషి నశించి పోయినాక లోని ఎముకలన్నీ చెల్లాచెదురు ఐ ఎటుపోవాల్సినవి ఆటుపోతాయి. కానీ ఈ దంతాలు మాత్రం పుర్రెను వదిలి పెట్టి ఎందుకు పోవు ? అట్లకాదంటే పుర్రె దంతాలను ఎందుకు వదిలించుకోదు ? ఏమిటి వీటి మైత్రీ భందం ? ఈ నశించని దంతాలలో కూడా మృత్యువే వుంది ఆనా ?. అంటే నశింపులేందికూడా మృత్యువు కు అతీతం కాదని అర్ధమా ? దేహం లోని ఎముకలు నశించి పోయి -- భూమిలో కలిసి- అటుచివర

పునర్జన్మము పొందాయి కానీ ఈ దంతాలకేమిటీ -- ఈ శాశ్వత భూ నివాసం ? ఇది దంతాలు చేసుకున్న పుణ్యమా పాపమా ?

దంతాలు లేకపోతే మనము మాట్లాడలేము కదా ? అందువల్ల దంతాలు ఉన్నందుకు గానూ పుర్రె ఆ పరమేశ్వరిని ఏవో ప్రశ్నల ను అడిగే ఉంటుంది . విన వచ్చిన సమాధానాలను వినటానికి పుర్రెకు చెవులు లేనందువలన - అది ఓ సమాధానం కోసం తరతరాలుగా ఒకే రకం ప్రశ్నలు వేస్తూనే వుంది .

కోట్లమంది - వస్తూ వున్నా దారి ఏదీ పోతూ వున్నా దారి ఏది ? మొత్తానికి ఒక్కటే దారి ఉన్నదా ? రెండు వేరువేరు దారులున్నావా ? ఆ దారి ఎవరికీ గ్రాహ్యం కాకుండా ఎందుకుంది ? మనకంటే ముందు ఆ దారి వెంట వెళ్లిన జ్ఞ్యానులు ఆ చీకటి దారిలో వెలుగు దీపాలు ఎందుకు వెలిగించలేక పోయారు ? వారి జ్ఞ్యానం వృధా అయ్యేట్లు చేసింది ఎవరు ?

ఓ పరమేశ్వరా –నన్ను రాజలాంఛనాలతో - ఆహ్వానించి నపుడు కూడా - నేను రానని మీసం మెలివేసి తిరస్కారం చేసాను . మొహం చాటేసాను .మాట దాటేసాను .. మరి ఇప్పుడు ఏ మర్యాదా లేని నీ పిలుపును - నేనెందుకు చప్పున అంగీక రించ వలసి వస్తున్నది ?
స్వర్గమో నరకమో నువ్వు ఇచ్చినదేదో - అదే నేను ఎందుకు స్వీకరించ వలసి వస్తున్నది ?
నేను ముఖం చాటేయలేని ఆ నా అశక్తత ఎక్కడిది ?
నాకు ఇష్టం లేని విందును నేను ఎందుకు తినవలిసి వస్తున్నది ?

పరమేశ్వరా ఆ రమ్మంటున్న వారు ఎవరు ? పొమ్మంటున్న వారు ఎవరు ? వాడెవడో ఇటు రమ్మను --బంగారు కానుకలు ఇచ్చి ప్రసన్నం చేసుకుంటాను ... నేను కోరిన పని చేయించు కోవటానికి కాదా నాడబ్బు?

ఇక్కడ ఎదో పని ఉన్నట్లు, అక్కడనుండి ఇక్కడికి కోట్లా ది మందిని పంపుతున్నావు . అక్కడ ఎదో పని వుందన్నట్లు ఇక్కడినుండి కోట్లాది మందిని అక్కడికి తీసుకు పోతున్నావు . ఎక్కడి వాళ్ళను అక్కడే ఉంచి పని గడుపుకోలేవా ? నీదేమీ తెలివి ?

మనిషి పుర్రె తానూ పుట్టిన నాటినుండి ఇలాంటి ప్రశ్నలు - ఇప్పటికి వరకూ ఎన్నో వేసేవుంటుంది . అన్ని ప్రశ్నలు కలిసి ఈ భూమండలం మీద కల దోమల జనాభా అంత వుండే ఉంటుంది . నిద్ర పోనివ్వని దోమల వలె .. నిద్రపోనివ్వని ప్రశ్నలను వేసే పుర్రెను ఒక్క తన్ను తన్నాలి అనుకుంటూ -మన రాజస్థానీ ఎడారి యాత్రికుడు ఆ పుర్రెను లాగిపెట్టి ఒక్క తన్ను తన్నాడు . మరి కొద్దీ సేపటికే అతనికి ఓ ఎడారి ఒయాసిస్ కనిపించింది . ఇప్పుడాతడు పుర్రె సంగతి, అదివేసే ప్రశ్నల ఆ సంగతీ పూర్తిగా మరిచిపోయాడు .ఇతడికి ముందు ఎన్నో లక్షల కోట్ల మంది మరిచిపోయినట్లుగా ...

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

13.దొంగ ఎక్కడున్నాడు **? 05-02-26**

మా ఇంటికి ఇద్దరు పిల్లలు వచ్చారు . వాళ్ళ ఆటలో భాగంగా ఎప్పుడూ అలా వస్తూనే వుంటారు. నేను ఏమీ అనను అన్న ధైర్యం తో ఇంట్లోకి పోయి కాసేపు దాక్కుంటారు . ఆపై వెళ్లి పోతారు . వాళ్ళది దొంగా పోలీసు ఆట కాబటికి మాఇంట్లోకి వచ్చిన వాళ్ళు దొంగలు . సరే ఆమె వున్నపుడు వాళ్లకు ఎదో ఒకటి తినమని ఇచ్చేది .వారి జ్ఞపకాలలో ఆమెను సజీవంగా ఉంచటం కోసం అని నేను కూడా వారికి ఎదో ఒకటి తినమని ఇస్తూ వుంటాను .

ఒకసారి ఓ ఆ బ్బాయి - నేను ఇచ్చినదేదో తింటూ - అక్కడే పడి వున్నా ఓ రైలు బొమ్మను చూపిస్తూ " ఈ బొమ్మ మేము తీసుకోమా ? అని అడిగాడు.

." వద్దు అది నిఖిల్ బొమ్మ . తీసుకోవద్దు . " అని వారిని అనునయించి పంపేసాను .

ఆటలో భాగంగా దాక్కునేందుకు గానూ ఆ పిల్లలు మళ్ళా మళ్ళా వచ్చారు . వెళ్లారు . చివరికి నేను కొంచం విసుగుచెంది, వారు రాకుండా గేట్ వేసుకుని ఏవోపనులు చూసుకున్నాను . ఎదో అనుమానం వచ్చి కొంత సమయం తరువాత చూద్దును కదా ఆ ట్రైన్ బొమ్మ కనపడలేదు .

“ ఆ పిల్లడు నిజంగా దొంగ పిల్లడు .నేను ఇవ్వలేదు అని దాన్ని దొంగిలించి తీసుకుపోయాడు “ అని నా మనస్సులో ఆ పిల్లాడిపై ఓ ఎఫ్ ఐ ఆర్ రాసుకున్నాను .

పై ట్రైన్ రాబరీ జరిగి ఓ నెల పైన గడిచింది .అలా పిల్లల్ని ఇంట్లోకి రానివ్వకూడదు అన్న ఫీలింగ్ మాత్రం పోలేదు .రానివ్వటంలేదు కూడా. ఒకనాడు దేనికోసమో వెతుకుతున్నానో గుర్తులేకుండా దేనికోసమో వెతుకుతుండగా వున్నట్లుండి ఆ ట్రైన్ బొమ్మ అక్కడ కనపడింది .

మా పిల్లలు, వాళ్ళ పిల్లల కోసం కొన్న అన్ని బొమ్మలను ఓ షో కేసులో పెడతారు . ఆ బొమ్మల లో ఈ ట్రైన్ వుంది . నేను దొంగ అనుకుంటున్న పిల్లవాడు ఈ ట్రైన్ బొమ్మను ఇక్కడ అమరికగా పెట్టి - మొత్తం బొమ్మలను ఒకసారి కనులారా చూసి కనుల పండగ చేసుకొని వెళ్లుంటాడని నాలోని మంచి మనిషి ఊహించాడు. కానీ నాలోని చెడ్డ మనిషి

నిద్రలేచి " అతడికి నచ్చిన అంత మంచి బొమ్మను నీకు వదిలి పెట్టి వెళ్లాడు అంటే--
ఇంతకన్నా మంచి బొమ్మేదో ఎత్తుకెళ్ళి వుంటాడు .బాగా చూడు- బాగా వెతుకు - అన్నాడు .
" అతడు తప్పక ఏదో ఒక బొమ్మ ఎత్తుకు వెళ్లి వుంటాడు ,అందుకు   సందేహం లేదు అను
కూంటూ నేను దొంగని మళ్ళీ పట్టుకున్నాను . ఎట్లా పట్టుకున్నాను అంటే? దొంగ
నామనసులో నే వున్నాడు కాబట్టి పట్టు కున్నాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ స్వంత కథ

12.ఆమె -నా-వల్ల –   **02-02-26**

స్నానం చేసి తడికల బాత్రూమ్ నుండి బయటికి వచ్చాను . పల్లెటూరి పురుషోత్తముడు
ఎలావస్తాడో అలా వచ్చాను . అంటే మొలచుట్టూ చాలీ చాలని తుండుకాక ఇంకేమీ లేకుండా
వచ్చాను . మొలచుట్టూ వున్నా తుండు సంగతి ఏమిటంటే - అది గోచీకి తక్కువ గా ఉందని
మొలకు చుట్టాను .

నేనాలా వచ్చేసరికి ఓ అరవై   దాటిన ముసలి బిచ్చ గత్తె మా వాకిట్లో నిలబడి " అమ్మా
దరమమ్మా "అని అరుస్తోంది . పురుషోత్తముడు లాగా నన్ను చూసి టక్కున తలవంచుకొని
పక్కింటికి నడిచింది .

మా ఎదురింటామె కి బిచ్చగత్తెల పట్ల జాలి వుంది కానీ ఫది రూపాయలు ఇచ్చే దాన గుణం
లేదు . పెట్టక పోయినా గానీ పెట్టే ఇంటిని చూపించినా పుణ్యమేనని ఆమె సిద్ధాంతము .
ఆ మె ఆ బిచ్చగత్తె తో " ఆగు సారొచ్చారు . ఏదన్నా ఇస్తారు " అని రికమెండ్ చేసింది .
అందుకు ఆ బిచ్చగత్తె "సార్లు అట్లా ఉండగా చూసే దానికి నేను లంజిని కాదు " అని ఇంకా
ఇంకా ముందుకు పోయింది .నేను మళ్ళా కనపడటం చూడలేక అన్నట్లు .

అప్పుడు నాకు బ్రహ్మానందం జీ అన్న ఓ డైలాగ్ గుర్తుకొచ్చింది " ఏంటి నేను ఎట్లా
కనపడుతున్నాను ?. ఒక రేంజ్ గౌరవం లో కూడా లేనా ? "అని ఫీల్ అయ్యాను .

సరే నేను డ్రెస్సుప్ ఐ బయటకు బయలు దేరబోతూ ఉండగా ఆ బిచ్చగత్తె . మళ్ళీ వచ్చి "
అయ్యా ధరమ్ "అని అరిచింది. ఇరవై ఇద్దామనుకున్న వాడిని - ఇప్పుడు ఆమె మీద కోపం
కొద్దీ పధి   రూపాయలే ఇచ్చాను - అసలు ఇవ్వక పోతే ఎదురింటామే గుండెల్లో వున్నా నా
పేరు దెబ్బతింటుందని .

ఆడవాళ్ళ నోట్లో నువ్వు గింజ దాగొద్దు అని బ్రహ్మ నో మరెవరో శాపం పెట్టారని మీకు తెలుసుగా
.
అలంటి శాపము లోకానికి మేలుచేయటానికి కాకపోతే బ్రహ్మ అలాంటి శాపము ఎందుకు ఇస్తాడు ? అందువల్ల మా ఎదురింటామే , ఆమె మా సందు అంతా టూర్ చేసి ఆ అడుక్కునేది "సార్లు అట్లా ఉండగా చూసి దానికి నేను లంజిని కాదు " అని అన్నది . " ఆ యమ్మ మహా పతివ్రతా దేవి .. మనకు నేర్పటానికి అట్లా మారు వేషంలో వచ్చింది. " అని టముకు వేసింది . అట్లా, ఆమె నా వల్ల ఆ పతివ్రతా శిరోమణి అయిపోయింది - ఇహ ఆ మరునాడు మా సందులోని వారు ఆమెకు పసుపు కుంకాలు పెట్టి పాత చీరలు బహూకరణ చేశారు.

మొగవాళ్ళు ఆడవాళ్లను గర్భవుతలను చేయటమే కాకుండా వాళ్ళని పత్రివ్రతలుగా కూడా చేస్తూ వుంటారు అని మీతో చెప్పదలిలిచి ఈ కథ చెప్పాను .ఇది నిజమేనా అంటే ? తనను కెలికిన మొగాడి చెంప పగల కొట్టిన గృహిణి ఏ కదా పాతివ్రతగా మారుతుంది అని ప్రశ్నించుకోండి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ యొక్క సొంత కథ

11. మూడు తీర్మానాలు . 01-02-26

పీ పీ అసెంబ్లీ లో తీర్మానాలు ప్రవేశపెడుతూ వున్నారు . ఆమోదిస్తూ వున్నారు . వివరణలు కూడా ఇస్తూ వున్నారు .అసెంబ్లీ ఐన వారిలో కొత్తగా ఎమ్మెల్యే గ ఎక్కిన వారు చాలా మంది వున్నారు . అందులో ఒకాయన లేచి " అయ్యా అవినీతి తాండవం ఆడుతోంది . అందుకని గవర్నమెంటు ఉద్యోగాల్ని బాగా తగ్గించండి . ఎంతకు తగ్గించాలంటే - ఇప్పుడున్నది ఫది మంది అనుకంటె - ఇకముందు ఇద్దరే ఉండాలి . ఇట్లా ఉంటే పనుల వత్తిడి పెరిగి , లంచం అడగటానికి - లంచం రాబట్టాలని ఆలోచించటానికి కూడా టైం దొరక్క ఉద్యోగులు గింజుకొని చస్తారు . దానితో లంచగొండి తనం హతం " అని తీర్మానం ప్రవేశ పెట్టాడు . ఇది మెజారిటీ ఓటుతో చట్టం ఐంది .

దీని వెంటనే శివ కాంతమ్మ గారు లేచి ఇట్లా తీర్మానం చేసింది ." పురాణాల లోనూ , పుస్తకాలలోనూ , కవిత్వాలలోనూ , అందగత్తె అంటే నడుము ఉండీలేనట్లు గానూ , జుట్టు కృష్ణ ప్రవాహం లాగా నూ , కళ్ళు మీనాల్లాగానూ వుండాలని , కొలతలు గట్టిగా వుండాలని , పొట్ట పలచగా వుండాలని ఎన్నో వర్ణనలు ఉంటున్నాయి . మోగా ముండాకొడుకులు అవి చదివి మేము అట్లాగే వుండాలని డిమాండ్ చేస్తున్నారు . వాళ్ళకోసం మమ్మల్ని మేము మైంటైన్

చేసుకోలేక చేస్తున్నాము . అందుకని అలంటి వర్ణన లను ఆ కవిత్వాలని నిషేదించామని చట్టం తెండి " అని అడిగింది .
ప్రతి పక్షం అయన లేచి " యువర్ ఆర్డర్ . ఇప్పుడా కవిత్వాలు రాసే వారే లేరు . అంతా చల్లబడ్డవారే . అందుకని వున్నా ఆ కాస్త పాత నిప్పుని ఆర్పీ వేయవద్దు " అని ఎదురు తీర్మానం చేసాడు .

మజ్జిగ మల్ల మళ్ళా రెడ్డి అనే యూత్ ఎమ్మెల్యే లేచి " ఆయా .. అవకాయను జీవకాయ అని పలకాలని చట్టం తెండి .   మామిడి కాయను చూసినా ఆవకాయను చూసిన ఆంధ్రా వాడికి జీవుడు లేచి వస్తాడు కాబట్టి అవకాయకు జీవకాయ అని పేరు పెట్టటం సంజసం అని నొక్కి వక్కాణిస్తున్నాను " అన్నాడు .

ప్రతి పక్షం అయన వెంటనే తగులుకుని " అయ్యా ఇప్పటికే ఈనా "జీవకాయ " అనే బ్రాండు పేరుతో కిలో ఆవకాయ ఆరు వందలకు అమ్ముకుంటున్నాడు . చట్టం ప్రకారం అందరూ జీవకాయ కావాలి అని అడగవలిసి వస్తే తన సేల్సు పెరుగుతాయని అయన ఆలోచన . అయన స్వార్ధ బుద్ధికి వ్యతి రేకంగా వేక్ అవుట్ చేస్తున్నాము " అని నిద్రపోతూ వున్నా తన వారిని నిద్ర లేపి బయటికి తీసుకుపోయాడు . .
వారణాసి ఉమా శ్రీ రామ్ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

10. స్వప్న వృత్తాంతము .   26-01-26

"కల" అంటే అది మనము ఇంతకు ముందు ఏది గ్రహించలేదో - దాన్ని మనకు బోధ చేయటానికి వస్తుంది . దేముడు మనతో మాట్లాడాలి అనుకుంటే ,లేదా మన ఆత్మా , మన మెదడు,   మనతో మాట్లాడాలి అనుకున్నపుడు కూడా స్వప్నం వస్తుంది . ఎప్పుడో ,ఎన్నడో ,ఎందుకో ఆగి పోయి ఎండిపోయిన దానినుండి కల మొలుచుకు వస్తుంది .

ఇవాళ   మధ్యాన్నం బోజనం చేసి ఆలా పడుకున్నాను . భోజనం సరిగ్గా అమరలేదని అసంతృప్తి మనసులో పెట్టుకొని పడు కున్నాను . అయితే కమ్మని నిద్ర మాత్రం పట్టింది . నా కలలోకి రావటానికి ఎవరో దారి శుభ్రం చేసుకుంటూ ఉండటం వల్ల - ఒక అసం తృప్తి మధ్య   కూడా కమ్మని నిద్ర పట్టింది అని చెప్పు కోవాలి .

అసంతృప్తి తో పడుకున్నా నేను ఎంతో సంతోషంగా నిద్రలేచాను . కారణం నా పక్కన మా అమ్మ నిలబడి . “ “అబ్బాయి చూడండి ఎలానిద్ర పోతూ వున్నాడో . సరిగ్గా తినసే లేదు . నీరసంతో జోగుతున్నాడెమో “ అని నా తండ్రితో అంటున్నది .

“వాడు అడిగినది నీవు వండలేదా ?చక్కగా వండలేదా ’అని నా తండ్రి నాతల్లి మీద కోపపడ్డాడు . పిల్ల వాడికి కలిగిన ఇబ్బందికి - అంటే నేను తినకపోవడం అనే దానికి తానే పూర్తి భాద్యురాలుగా వున్నందుకు మా తల్లి ఎంతో సంతోషించి “ కొడుక్కోసం ఏమి తెస్తారో తెండి . వండి పెడతాను “ అన్నది .

నాతల్లి తండ్రీ ఇట్లా మాట్లాడుకుంటూ ఉంటే వారి హృదయం లోని ప్రేమను అర్థం చేసుకుంటూ నేను నిద్ర లేచాను . అందుకే సంతోషంతో నిద్ర లేచాను అన్నాను .

కాక పోతే నా తల్లీ తండ్రి గతించి పోయి ఇప్పటికి ఎన్నో సంవత్సరాలు - దశాబ్దాలు అయిపోయింది . ఇప్పటి ఈ సంభాషణ వారు నా స్వప్నంలో నా పక్కన నిలబడి మాట్లాడుకున్న మాటలు . ఎప్పుడో స్వర్గస్తులైన తల్లి తండ్రులు కూడా పిల్లల మీద తొలినాటి ప్రేమతోనే ఉంటారని నా ఆత్మ లేదా ఆ పరమాత్మ ఈ స్వప్నం లో నాతో అంటున్నారా ?

ఒకప్పుడు అంటే నా తల్లి తండ్రులు జీవించి వున్నపుడు వారు నామీద చూపిన ప్రేమను, కేరింగును సక్రమంగా గ్రాహ్యం చేసుకో లేక పోయానే అనే పాస్చాత్తాపము నాకీ కల ను తెప్పించిందా ? నా తల్లి తండ్రులు వున్నపుడు నాకు గ్రాహ్యం కాని విషయము -ఇప్పుడు నాకు గ్రాహ్యం కాదలిచి ఇట్లా స్వప్నం గా వచ్చిందా ?

“చచ్చి ఏ లోకాన వున్నా సరే - మీ తల్లి తండ్రులు మీ పై ప్రేమను ఒదులు కోరు” అని చెప్పేదానికి అని ఆ భగవంతుడు నాకీ స్వప్నం కల్పించాడా ?

“నీకు ఏమి వున్నా లేక పోయినా , ఎవరున్నా లేకపోయినా నిన్ను ప్రేమించే తల్లి తండ్రులు- ఎప్పటికీ వుంటారు” . అని నా ఆత్మ నాతో చెప్పుటకు ఈ స్వప్నాన్ని ఎంచుకున్నదా ?

నేను ఒక నాడు ఎదో ఘాఢ నిద్రలో వున్నపుడు ఏమి జరిగిందో అన్న దానిని వెల్లడి చేయటానికి ఈ స్వప్నం వచ్చింది అనికూడా అనవచ్చు . ఎందుకంటే అప్పట్లో నేను

రైల్వే లో నైట్ డ్యూటీలు చేసేవాడిని . పుట్టినింటికి వచ్చి తినీ తినకుండానే నిద్రకు పడుకునే వాడిని . నిద్ర పోతున్న నన్ను చూసి నా తల్లి తండ్రులు ప్రేమ మేరా నాఅగురించి ఇట్లాగే భాషించుకున్నారని - నాకు తెలియని విసహాయాలను నాకు తెలియ చేయటానికి ఈ స్వప్నం వచ్చిందా ?

మనకు మన జీవితం లో దొరికిన సుఖశాంతులకు - జీవితం పట్ల కలిగిన మధుర స్వప్నాలకు మన తల్లి తండ్రులే మొదటి బీజం వేశారని ఈ కల చెపుతున్నది కావచ్చు నా ?

తల్లి తండ్రులు మనస్వప్నంలోకి వచ్చి - ప్రేమ స్వరూపులై- మనకు దర్శనం ఇవ్వటం మన ము ఈ జన్మలో చేసుకున్న సుకృతము అని ఈ స్వప్నము మనపట్ల సాక్ష్యము పలుకుతున్నదా ?

నాకు ఇప్పుడు 65. జీవితం ఏవోవో అసంతృప్తులు కలగటం సహజం . ప్రతి అసంతృప్తి తరువాత " నా అమ్మా నాయన ఇంకా బ్రతికి ఉంటే నా ? అనుకుంటాను . ఇలాంటి ఆలోచనే నేను వారికి ఇవ్వగల నివాళి అనుకుంటూ ఈ స్వప్న వృత్తాంతం రాసాను .

వారణాసి సావిత్రి మరియూ లక్ష్మీ నరసింహయ్య - ఆఫ్ అమరావతి గార్ల స్మృతితో - వారి ప్రధమ పుత్రుడు రామకృష్ణ.

10. ముసలాయన తుది కోరిక .. **25-01-26**

వాళ్ళ ముసలాయన హాస్పిటల్ లో పడ్డాడు అని అమెరికాలో ఉంటున్న అయన మనమడు - అయన ముని మనమడు ఎక్కువ చార్జీ ఇచ్చి ఫ్లైట్ ఎక్కి వచేసారు .

" తాతా ఎమిటి నీ ఆఖరి కోరిక ? " అని మనుమడు ముసిలాయన్ని అడిగాడు .ఇందుకు ముసలాయన " నా మనుమడిని ముని మనుమడిని చూడాలన్నదేరా నా తుది కోరిక " అంటాడని , అట్లా అంటే తాను ఎంతో ఖర్చుపెట్టుకుని ఎంతో శ్రమపడి వచ్చినందుకు -తనకు తగిన ఫలితం దక్కినట్లే నని అమెరికా వాలా అనుకున్నాడు .

కానీ ముసలాయన కూడదీసుకొంటూ " కొత్త దేముదీని చూడటమేరా నా కోరిక " అన్నాడు ముసిలాడు

ఏంటీ ? అని అమెరికా వాలా రెట్టించి అడిగినపుడు ముసలాయన ఇట్లా చెప్పాడు " నా చిన్న తనంలో పాండురంగడు అనే దేముడు ఆంధ్రాకి వచ్చాడు . ఇప్పుడేమైనాడో తెలియదు . ఆ తర్వాత అయ్యప్ప వచ్చాడు. ఆ తరువాత దత్త ఆంజినేయ స్వామీ వచ్చాడు . తరువాత సంతోషి మాత వచ్చింది .మొన్నీ మధ్యనే ప్రత్యంగిరా మాత వచ్చి మాయం ఐంది . ఆ వంటనే వారాహీ మాత కూడా వచ్చి తన అదృష్టాన్ని పరీక్షించుకుంది . షిరిడీ సాయి వచ్చాడు . పుట్టపర్తి సాయి వచ్చాడు. ఈ రకంగా కొత్తదేముళ్ళను తెచ్చుకోవటం మనవాళ్ల తో పాటు నాకు కూడా ఇష్టము . నా తోటి వారు , వారి ఇష్టం కొద్దీ వారు ఏ క్రొత్త దేముడ్ని తీసుకువస్తారో చూసి , వారిని అర్చించి మరణించాలని నాకున్నది . పాత దేముడు గబ్బుక్కున ఇవ్వటానికి , ముందు వెనక లాడే స్వర్గాన్ని , క్రొత్త దేముడు చిటుక్కున ఇచ్చేస్తాడేమో ?అనే ఆశ పీకుతున్నది . ఎటొచ్చీ స్వర్గానికి పోవాలన్నదే నా ఆఖరి కోరిక " అని ముసలాయన అన్నాడు .

" నాన్నా ఈయనాకు బీసెస్ ను ప్రకటించుదామా ?" అన్నాడు మునిమనుమడు .

" లాభం లేదు . "“కొత్తాదేముండండి" అనే పాట వినిపించినపుడు ఈయన కూడా ఆటుపోయి అక్కడేమి లేదని మళ్ళీ ఇక్కడికే వచ్చాడు . ఆంధ్ర పీపులు ఆర్ క్వయిట్ ఆన్ శాటిస్ ఫైడు పీపుల్ అబౌట్ ఓల్డ్ గాడ్స్ అండ్ ఓల్డ్ పూజాస్ .మీ తాత లాంటి వారు వూళ్ళో వున్నా దేముడిని వదిలేసి , ఎక్కడో వేయి కిలోమీటర్ల అవతల వున్న అదేదేముడి విగ్రహాన్ని చూడ పోతారు . మా తాత అదృష్టం పుచ్చి - ఏ గురీజీనో , బాబాజీనో ,వాస్తు సిద్ధాంతి యో ,హోమ సిద్ధాంతి యో, నవగ్రహ సిద్ధాంతియో ,.సినిమా ప్రొడ్యూసరో ఎదో ఒక కొత్త దేముడిని ఫీల్డ్ లోకి తీసుకు రాకపోరు . ఆ దేముడిని చూసే లక్కుంటే తాత బ్రతుకుతాడు లేకపోతే పోతాడు . ఈ ఇందులో మనం చేయగలిగింది ఏందీ లేదు " అన్నాడు ముసలాయన మనుమడు . ఈ లోగానే అంటే ఒక్క క్షణం కిందే ముసలాయన లోని జీవుడు క్రొత్త దేముని వెతుక్కుంటూ క్రొత్త లోకాలకి వెళ్ళిపోయాడు .

“ఆంధ్రా వాళ్ళంటేనే అంత కొత్త దేముడ్ని వెతుక్కుంటూ ఎక్కడికి పొమ్మన్నా పోతారు . అలా వెతుక్కుంటూ కాసమీర్ టూ కన్యా కుమారికి తిరుగుతుంటారు . ఎక్కడా కనపడక పోయినపుడు పైలోకానికి వెళ్లి వెతక టానికి కూడా సిద్ద పడతారు..ఇప్పుడు

మీ తాత చేసినట్లుగా " అని అమెరికా వాలా తన ఆంధ్రా వారి అద్వైత సిద్ధాంతాన్ని తన కొడుక్కు బదిలీ చేసాడు .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

9.కార్తీక మాసం పూజలు **--   24-01-26**

నిన్నటి కార్తీక మాసం నాడు నాకు బాగా తెలిసిన పల్లెటూరికి వెళ్ళాను . అక్కడ వున్న శివాలయపు అర్చకుడు నాకు బాగా తెలిసినాయన . ఈ కార్తీక మాసంలో నాకోసం - నాపేరున ఏదన్నా స్పెషల్ పూజచేసి - నన్ను నేరుగా శివయ్య దృష్టిలో పడేట్లు ఏదన్నా చేస్తాడుఅనుకుంటూ వెళ్ళాను .

వంద కొబ్బరి చెట్ల మధ్య ఆ శివాలయం వుంది . ఓ కోబ్బరి చెట్టుకు కట్టిన మైకు లో నుండి - అప్పుడే ఆటో దిగిన నాకు ఇట్లాగా వినిపించింది " అయ్యా . చేతులలో నీరు వేసుకొని పానవట్టాన్ని తుడవండి " " అమ్మా ఇదిగో ఈ విభూతి సార్ కు అందించండి " "అయ్యా ఇప్పుడు లింగాన్ని కడగండి " " అమ్మా మీరు పూలు సమర్పించండి "- ఇట్లా చెప్పి న తరువాత ఎదో ఒక మంత్రము చెప్పి   తన పూజ సాగిస్తూ వున్నాడు మా అర్చక మిత్రుల వారు .

భక్తులు అందరూ నిష్క్రమించే దాకా నేను వేచి ఉండి " మిత్రమా ,లింగాన్ని అందరిచేతనూ తాకిస్తూ శాస్త్రము ఒప్పుకునేనా ? "

అయన అన్నాడు " శాస్త్రము ఎవడికి కావాలండీ ? దేముడి మడి లాంటిది కట్టుకొని ఉంటాడని ఎవడు అనుకుంటూ ఉన్నాడాండీ ?   ఇలాంటి వన్నీ ఎవడికి కావాలండీ ? అదేదో యూ ట్యూబ్ వీడియో లో వాడెవడో - వందరూపాయలు ఇచ్చి మా గుళ్లో దేముడిని ముట్టుకో వచ్చు అని చెప్పాడు .అది వాడి సొంత కల్పనే . కానీ అప్పటి నుండి ఇక్కడికి వచ్చి నాకో వంద ఇచ్చి లింగాన్ని తాకి సంతోషించే వారు ఎక్కువైనారు . వారి సంతోషం నేనెందుకు కాదనాలి ?అని - దాన్ని ఇంకొచమ్ అడ్వాన్స్ చేసి వెయ్యి రూపాయలకి ఈ పూజ ప్రవేశ పెట్టాను . ఇప్పుడు నాపని ఎంతో దివ్యంగా ఉంది " " అవును డబ్బుతోనే అంతా ఉంది అనుకునే భక్తులుంటారు . వారు దేముని కరుణా కటాక్ష వీక్షణాలు కోరటం కన్నా - దేముని కోసం ఇంత డబ్బు పారేసి దేమునికి షేక్

హ్యాండ్ లాంటిది ఇవ్వటమే మేలని తలుస్తూ వుంటారు . అసలు ఈ దేముడ్ని తాకిచూడాలి అనే పిచ్చి ఎందుకు వచ్చిందో ? తాకితే మనదేం పోయింది అని మీరు అనుకోటం , తాకితే తానేదో గొప్ప భక్తిని ప్రదర్శించినట్లు - దేముడు ఆ భక్తికి ఐస్ ఐ పోతాడు అని భక్తుడు అనుకోటం తప్పు ? అని నేన న్నాను

“ అవునండి - కార్తీక మాసం గదా అని ఆయనేదో ఎక్కడికీ కదలకుండా అక్కడే కూచున్నట్లు - వంద రూపాయలు ఇస్తే అయన తో ఓ షేక్ హ్యాండ్- తీసుకొని ఒక్క ఏడాదిలో సాధించే ముక్తి ఒక్కరోజులో సాధించ వచ్చును అని జనం అనుకున్నట్లూ గా ఉంది వ్యవహారం ."

ఈ ఆలయ అర్చకుల వారు నాకు చిన్న నాటి మిత్రుడు కూడా . అందుకని మా సంభాషణ అనేక మలుపులు తిరిగింది . చివరకు ఇట్లా అనుకున్నాము ."వినటానికి జనానికి కోపం వస్తుందేమో కానీ - రోజూ ఒకే దేముడి మొఖం చూడటానికి కూడా ఇష్టం ఉండదు . ఉందే అనుకున్నా అదే అలంకారము లో చూడటం కూడా ఇష్టం ఉండదు . వారి కొరికాకొద్దీ అమ్మవారికి అయ్యా వారికి రక రకాల వస్త్రాలు , పూలతో అలంకరించి చూపాలి. చివరికొచ్చి మా పని కష్టతరంగా వుండండి"అన్నాడు .

“ఏమండీ మన మన పండగలు అంటే అదే కదా ? కానీ
మీరు మాట్లాడింది క్షంతవ్యం కాదు” అని నేను చెప్పుకొచ్చాను.

“ దేముని మీద మానవ స్వభావం గురించి చెప్పాను కానీ పండుగలంటే నేనాకేమీ ద్వేషం లేదండీ. ఆరోజున నేనింకో రూపాయ ఎక్కువ సంపాదిస్తాను - అని అయన అన్నాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత సంగతి

8.ఘరానా బుల్లోడు –   21-01-2026

గొడవారి జిల్లాలు అని రెండున్నాయి . అందులోని ఒక దాంట్లో ఖండవల్లి అనే ఊరొకటుంది . అందులో మంచిరాజు మహాలక్ష్మి అని మా సోదరి వున్నది . ఆమె ఒక సారి ఎదో ధర్నాలో పాల్గొని పోలీసుల మీదకు ఒంటి కాలి మీద పోయింది . అది పేపర్లలో చూసి ఆమె తెగువకు మెచ్చి, ఆమెను ఆల్ ఆంధ్ర అంగన్ వాదీ కార్యకర్తల ప్రసిడెంట్ గా ఎన్నుకున్నారు . . అమే గెలుపుకు అభినందనలు అందచేద్దామని నిన్నటి సంక్రాంతికి అట్లా వారింటికి వెళ్ళాను .

“ రండి అన్నయ్య గారు . ప్రెసిడెంట్ టూ ప్రెసిడెంట్ మీటింగ్ అంటే బయలు దేరాను .. మీరొచ్చారు . నేనొచ్చే సరికి మీరేదన్నా తిని రండి . వచ్చి ఎదో ఒకటి వండు తాను. ఎదో ఒకటి ఇంత తిందాము . మీరు మాత్రము ఎంత తింటారు ? ” అని నాకు అనునయించి చెప్పి నాకేమీ తినేందుకు పెట్టకుండానే ఆమె- మా అటు వెళ్ళిపోయింది .

గోదారి జిల్లాల మమకారాలు - ఎటకారాలు మీకు తెలీనివి కావు .

బ్రహ్మాజీ రావు హోటలు అని బోర్డు కనపడితే అందులోకి వెళ్లి కూచున్నాను . అప్పుడు సర్వర్ వచ్చి ఆర్డర్ గురించి అడక్కుండా “ సార్ మీరెవరో మాకు తెలీదు . ఈ సిటీలు మీకోసం కాదు మీరు పోయి ఆ సీట్లలో కూర్చోండి “ అని చెప్పి వెళ్లి పోయాడు . నేను అహం దెబ్బతిన్న విఐ పీ ముఖం పెట్టాను .మా చెల్లి వారి వూరిలో నేను రొండో తరగతి పౌరుడి గా అయ్యానా ఏమిటి? అని తీవ్ర కోపంతో క్యాష్ కాంటర్ వైపు చూసాను ఆ నా ముఖం చూసి ఆ ఓనర్ వచ్చి “ సారూ అవి అప్పు సీట్లు . అంటే అప్పు పెట్టి తినే వాళ్ళ కోసం వేసిన సీట్లు . అటుపక్కవి క్యాష్ పార్టీ సీట్లు . ఈ వూళ్ళో ఘరానా మనుషులు ఎక్కువ . తిన్నంత తిని “అప్పు రాసుకో” అని మీసం దువ్వుకుంటా వెళ్లి పోతారు. ఈ ఘరానా పద్దు గాళ్ళను ఏమీ అనలేము . కానీ వీడు చేతిలో కానీలేక అప్పులు చేసి తినే వాడురా అని నలుగురు చేత అనిపించగలిగితే - ఈ ఘరానా తిండిగాళ్ళు అప్పూ ఆడక్కుండా క్యాష్ ఇచ్చి తింటారని ఇట్లా సెటప్ చేసేశాను .యాయ్ ఎలాగుందండీ మన తమాషా ? కానీ మీరు ఈవూరి మనిషి కాదు కాబట్టి క్యాష్ పార్టీ . కా మీరు క్యాష్ పార్టీ కాబట్టి ఈ అప్పు సీట్ల లోంచి పోయి ఆ క్యాష్ సీట్లలో కూచోండి . క్యాష్ వాళ్లకి ఇడ్లీ మీద వెన్న ఫ్రీ . గట్టి చెట్నీ ఎక్స్ట్రా వేస్తాము ఫ్రీగా “ అన్నాడు .

అప్పుడు నేను “ఏమయ్యా పెద్ద మనిషి ? నేను ఈ వూరికి సంభందం లేని మనిషినని ఎట్లా అనుకుంటున్నావు ?నేనెవర్నో తెలుసునా ? అంగం వాదీ “ప్రెసిడెంట్ మహాలక్ష్మి మా చెల్లెలు. నన్ను అప్పుసీట్లలో కూచోపెట్టి టిఫిన్ పెట్టు .” అన్నాను . ఆమె పేరు మీద అప్పు రాయి . లేదంటే ..నీ ఆబోరు దక్కదు ”అని ఎదో బెదిరించాను . చూసారుగా క్షణంలో ఆఊరి ఘరానా పెద్ద మనిషిగా మారిపోయాను .

గోదారి వారి వెటకారం కొద్దీ అనుకుంటాను , వాడు గడగడ లాడి “ అయ్యో తమరు మహాలక్ష్మి గారి అన్నగారా ?అయితే ఎంత గొప్పోరో ను . ఆ తల్లి ఎంత దయగలతల్లో ను . మా కందరికి కరోనా టీకాలు ఆమెనే వేసింది . ఆమె చేతి చలవతో చచ్చే వాళ్ళను బ్రతికించింది . ఆమె మా దేవత బాబూ, మా దేవత “ అని కళ్ళు తుడుచుకున్నాడు .

మన టస్సా పారి, వీడు లొంగేడు కదరా అని ,
" మరి ఏమనుకున్నావో ఏమోనూ .. చూసావుగా నా ఘరానా . మా బావా మా చెల్లి పేరున అప్పురాసి అడిగింది అట్టు కొచ్చి ఇచ్చి బ్రతికి పోండి " అన్నాను .

మా చెల్లి మూలంగా నేను ఘరానా బుల్లోడుగా మారి అప్పు సీట్లలో కూచుని ప్రతిరోజూ తింగలిగింత తిన్నాను . ఈ సౌకర్యము కొద్దీ ఒకరోజు అనుకున్న వాడిని వారం రోజులు వారితోనే తిష్ట వేసాను . అప్పు పెరిగి పోతున్నదని మా చెల్లికి తెలీదు . ప్రెసెడెంట్ గారిని అడిగితే ఏమి తంటా వస్తాదో ఆహోటల్ వాడు గమ్ము నున్నాడు .

నేను మాత్రం ఘరానాగా తిని . పూరాగా బలిసాను . మోటా బకరాగా అయ్యాను . అప్పు సంగతి మా చెల్లికి తెలీక " అన్నయ గారికి మా బోరు నీళ్లు బాగా సరి పడ్డాయి "అని ఆ పంపు కేసి చూసి మొక్కులు మొక్కింది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ ఆఫ్ అమరావతి స్వంత కథ

.

7.రామ సేతు **19-01-26**

సోషల్ మీడియాలో ఎవరో - రామాయణం లో ని కొన్ని శ్లోకాలను ఉదాహరించి, రామాయణం ప్రకారం రామ సేతు యొక్క పొడవు ఇంత అయితే - శ్రీలంక భారత దేశము మధ్య యదార్ధంగా వున్న దూరము ఇన్ని కిలో మీటర్లే . ఈ వత్యాసాన్ని బట్టి రామాయణం జరగలేదని - ఎవరో ఊహించి రాసారు అని చెప్పుకొచ్చారు . దీనిమీద అంటే రామాయణం లేదు అనటం మీద ఇంకొక రెవరో త్రీవ్రంగా స్పందించి "నోరు మూయారా పిచ్చి కుక్కా " అన్నట్లు ఏదో అన్నారు .
ఈ నేపధ్యం లో — కొన్ని విషయాలు —

ఇండియన్ సబ్ కాంటినెంట్ అనే మాట వున్నది . ఈనాటి ఇండియా , పాకిస్తాన్ , బాంగ్లాదేశ్ , నేపాల్ , భూటాన్ , శ్రీ లంక , మాల్దీవ్స్ , అనే ఏడు దేశాల భూ భాగల గురించి ఒకేసారి చెప్పటానికి ఈ మాట వాడుతారు . క్రీస్తు పూర్వం నాలుగు లేదా మూడు వందల ఏండ్ల క్రితము ఈ భూభాగాల ప్రజలు సంచారము చేసుకుంటూ ఈ

ఏడూ దేశాల లోని ఈ భూభాగాలలో సైనా తిరుగుతూ ఉండేవారు అని భావిస్తారు .వీరు సంచారం చేసుకుంటూ నేటి రష్యా భూభాగం లోకి కూడా వెళ్లగలిగారు .

పై ఏడు దేశాలలో , ఎక్కడో సముద్రము నీళ్ల మధ్య వున్న   శ్రీలంక ఎందుకు వున్నది అనే విషయము గురించి జెనరల్ నాలెడ్జి కోసం తెలుసుకుందాము . ఎప్పుడో ఒకప్పుడు భారత్ కు– శ్రీలంకకు మధ్య - ఓ బ్రిడ్జి లేదా రహదారిలా అమరిన సహజ సిద్దమైన నేల ఉండేది. సహజ సిద్ధంగా / ప్రకృతి కారణంగా ఏర్పడిన ఇలాంటి నేలను " ల్యాండ్ బ్రిడ్జి" అంటారు . ల్యాండ్ బ్రిడ్జి అనేది రొండు పెద్ద భూభాగాలను కలుపుతూ- తన మీదుగా మానవులు పశువులు - జంతువులు- వలసలు వెళ్ళటానికి, వృక్షాలు విస్తరించుకుంటూ వెళ్ళటానికి వీలు కల్పిస్తూ ఉంటుంది . ఈల్యాండ్ బ్రిడ్జి లు అనేవి సముద్రము లోని సున్నపు రాయి ఇసుక దిబ్బలు పగడపు దిబ్బల వంటి సహజసిద్ధ పదార్ధాల సమ్మేళనంగా ఏర్పడతాయి .సముద్ర పు లోతు తగ్గినపుడు ఏర్పడిన ఈ ల్యాండ్ బ్రిడ్జిలు - సముద్రపు లోతు మరల పెరిగినపుడు తిరిగి సముద్రపు కోతకు గురిఐ అంతరించి పోతాయి.

పైన చెప్పిన లాండ్ బ్రిడ్జి ఏ కాక, " ది బేరింగ్ స్ట్రెట్ /బేరింగ్ జలసంధి" అనే చోట కూడా ఒక ల్యాండ్ బ్రిడ్జి వుంది . దీని పేరు Beringia బెరింగియా . ఇది సైబీరియా ను అలాస్కా భూభాగాలను కలుపుతూ ఉండేది . ఈ ల్యాండ్ బ్రిడ్జి ఎంత పెద్దదంటే , ఈ బ్రిడ్జీ మీద మొక్కలు మొలిచి - కాయలు కాచి - విత్తనాలు పెదజల్లుకుంటూ తాము పుట్టిన భూఖండాలను దాటుకుని ఈ బ్రిడ్జిమీదగా వేరే భూఖండాలకు వెళ్లాయి . ఈ బ్రిడ్జి ఇప్పుడు లేదు.   కానీ మానవ జాతు లు , జంతుజాతులు   , వృక్ష జాతులు , అనేక రకాలుగా విస్తరించటానికి ఈ Beringia బెర్గియా బ్రిడ్జి ఎంతో ఉపయోగపడింది .సముద్ర మట్టం   పెరిగినాక ఈ బ్రిడ్జి కూడా అదృశ్యం ఐ పోయింది. శ్రీలంక మరియూ భారత్ మధ్య కల ల్యాండ్ బ్రిజికూడా ఇటువంటిదే .

అట్లాగే English Channel,గా అందరికీ తెలిసిన స్ట్రెట్ అఫ్ డోవర్ "డోవర్ జలసంధి" వద్దకూడా ఒక ల్యాండ్ బ్రిడ్జి ఉండేది . ఎంతో పూర్వకాలం లో ఇది బ్రిటన్ ఫ్రాన్సు భూభాగాలను నేల ద్వారా కలుపుతూ ఉండేది . ఇది సుద్దముక్కలతో ఏర్పడిన నేల అవటం వల్ల , దీనిలో పగుళ్లు వచ్చి -   సుద్దముక్కలు క్రమంగా   నీటిలో కరిగి ఇది మాయం అయిపోయింది . ఇప్పటి   English Channel   England (United Kingdom) మరియూ France ను కలుపుతూ ఉంటుంది .

పై విధంగా చూసినపుడు ల్యాండ్ బ్రిడ్జిలు అనేవి ప్రకృతి యొక్క సహజ సృష్టి . ప్రకృతి వింతలను దేముని మహిమగా చెప్పటం అన్ని మతాలూ అనుసరిస్తాయి .

ఇక భారత్ కి - శ్రీలంకకు మధ్య -ఎప్పుడో చరిత్రకు అందని కాలానికన్నా ముందు నాటి నుండి వున్నా ల్యాండ్ బ్రిడ్జి కి "ఆడమ్స్ బ్రిడ్జి ". లేదా "రామ సేతు" అని అని పేర్లు . ఒక దానికే పరస్పర విరుద్ధ మైన రెండు పేర్లు ఎందుకున్నాయి ? రామ సేతు అనే పేరును హిందూ మతము పెట్టింది .

ఆడం బ్రిడ్జి అనే పేరు గురించి ఏమిటంటే – ఇస్లాం మరియూ క్రిస్టియానిటీ అనే రెండు మతాల ప్రకారము ఆడమ్ అంటే సృష్టిలోని మొట్టమొదటి పురుషుడు .అయన స్వర్గం నుండి భూమికి దిగి వచ్చాడు .
భూమిని స్వర్గాన్ని కలుపుతూ ఒక నేల మార్గము {ల్యాండ్ బ్రిడ్జి } ఉండగా – ఆడం ఆ మార్గం వెంట క్రిందకు దిగి వచ్చాడు .

శ్రీలంకలో ఈ నాడు ఆడమ్స్ పీక్ అని పిలవబడే ఒక కొండ శిఖరము వున్నది . ఈ శిఖరపు రాతి బండల మీద ఒక మనిషి నడిచినట్లు పాదముద్రలు కనపడతాయి . .వీటికి " శ్రీ పాద"ముద్రలు అని పేరు . ఈ పాదముద్రలు శివునివి అని హిందువులు బుద్ధునివి అని బౌద్ధులు పేర్కొంటారు .

అరబ్బు వారు - సుఘంద ద్రవ్యాల వర్తక వాణిద్యాల కోసం అనేక భూభాగాలలో పర్యటించే వారు అన్నది నిర్వివాదాంశము కదా ? వారు ఈ పాదముద్రలను గురించి - శ్రీలంక కు భారత్ కు మధ్య వున్నా ల్యాండ్ బ్రిడ్జిని గురించి తెలుసుకున్నారు .మొదటిలో వీరు ఈ ల్యాండ్ బ్రిడ్జిని" Set -Bandhai," "Bridge of the Sea". అని పిలిచి ఆ తదుపరి దాన్ని తమ మత అవసరాలకోసం వాడుకున్నారు .శ్రీలంకలోని కొండ శిఖరము మీద వున్నది స్వర్గం నుండి నేలమీదకు అడుగు పెట్టిన తమ ఆడమ్ యొక్క పాద ముద్రలేనని , స్వర్గం నుండి శ్రీలంకలోకి అడుగు పెట్టి , అక్కడనుండి శ్రీలంక ల్యాండ్ బ్రిడ్జి మీదుగా ఇండియా సబ్ కాంటినెంట్ లోకి వచ్చి - షుమారు 4.4 million square kilometers (1.7 million square miles)} విస్తీర్ణం లో కల ప్రజలకు మూల పురుషుడైనాడు అని చెప్పటం కోసం , అరబ్బులు శ్రీలంకలోని కొండా శిఖరానికి "ఆడమ్స్ కొండ అని శ్రీలంక ల్యాండ్ బ్రిడ్జికి "ఆడమ్స్ బ్రిడ్జి" అని నామకరణం చేసుకున్నారు . అప్పటికి ఈ శ్రీలంక ల్యాండ్ బ్రిడ్జికి రామ సేతు అని పేరు వున్నది . ఇస్లాం మతపు ప్రభావము భారత దేశము మీద వున్నా కాలంలో "రామ సేతు " అనే

మాటకు "ఆడమ్స్ బ్రిడ్జి" అనే మాటను పర్యాయ పదం చేశారు .ఖురాను ఆడమ్ ఎక్కడ అడుగు పెట్టాడు అనేది స్పష్టం చేయక పోవటం వల్ల అరబ్ వారు ఆడమ్ ను శ్రీలంకలో కి ప్రవేశ పెట్టగలిగారు .

ఇక . బ్రిటీష్ వారు ఇండియాకి వచ్చి రాజ్యము స్థాపించినాక - 1804 నుండి - రామ సేతు అనే మాట ను పూర్తిగా విస్మరిస్తూ " ఆడమ్స్ బ్రిడ్జి " అనే పేరును బాగా ప్రచారం / వాడుకలోకి తెచ్చారు. దీనికి కారణం "ఆడమ్" అనే అయన క్రిస్టియానిటీలో కూడా వున్నాడు కాబట్టి. బ్రిటిష్ వారు ఈ పేరు మార్చలేదు సరికదా క్రిస్టియానిటీ యొక్క ప్రథమ పురుషుడు మీ ప్రాంతపు వాడే - అని చెప్పే టందుకు వీలుగా/ రుజువుగా ఆడమ్స్ బ్రిడ్జి అనే మాటను వాడుకోవాలన్న ఆలోచనతో - "ఆడం బ్రిడ్జి " అనే పేరునే అన్ని చోట్లా రికార్డు చేస్తూ వచ్చారు . క్రిస్టి యానిటీలో ఆడం అనే అయన పుట్టలేదు - దేముని చే తయారు చేయబడ్డాడు .

రామ సేతును బ్రిటిష్ వారు ఆడమ్స్ బ్రిడ్జి పేరున చెరిత్ర పుటల్లోకి - రికార్డుల్లోకి ఎక్కించగా , ఆ పేరు ఇప్పటికీ తొలిగి పోకుండా వుంది . రామాయణం లో పిడకల వేట ఎందుకు అన్నట్లు న్నారో ఏమో - రామ సేతు బ్రిడ్జి ని ఆడమ్స్ బ్రిడ్జి ని చేయటం మీద ఆనాటి దేశ నాయకులెవ్వరూ ఉద్యమాలు చేయలేదు .

ఏది ఏమైనా రొండు విడి విడి పెద్ద భూభాగాలను కలుపుతూ ఒక సహజ మైన బ్రిడ్జి వంటిది శ్రీలంక - భారత్ మధ్యఉండటంతో - భారతీయులు దీనిని రామాయణ కథలోని భాగం చేసి "రామ సేతు" అనే పేరు పెట్టారు . సహజ సిద్ధం ఐన ఒక బ్రిడ్జి వంటిది ఉండగా - అది నశించి పోయే దశలో ఉండగా - రామ దండు దానిని పునర్రుద్ధరించు కుంటూ ముందుకు కదిలి లంకకు చేరింది అన్నట్లు. ఈ ల్యాండు బ్రిడ్జిని పునరుర్ద రిస్తే - ఉడుత వంటి చిన్న ప్రాణి కూడా సంతోషిస్తుంది అన్నట్లు మన వారు ఊహించి అందుకు తగ్గ పౌరాణిక కథ కూడా అల్లారు .

ఏమైనా ల్యాండు బ్రిడ్జీలను పునరుర్ద రిస్తే సమస్త ప్రకృతికీ మేలు జరుగుతుంది - భూ మాత సంతోశిస్తుంది స్తుంది అనేలాంటి ఆలోచన భారతీయులతో పాటు చైనా వారికీ వుంది . ఒప్పుడు ల్యాండ్ బ్రిడ్జిలు వున్నచోట నిజమైన కాంక్రీట్ బ్రిడ్జిలు కట్టటం - ద్వారా ఎంతో అభివృద్ధి సాధించ వచ్చు అనే భావనతో - వారు ఇప్పుడు తమ భూభాగం లో నశించి పోయిన ఒక ల్యాండు బ్రిడ్జి స్తానం లో ఒక కాంక్రీట్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు దాని పేరు Danyang-Kunshan Grand Bridge - పొడుగు 164. 8 కిలో మీటర్లు

ల్యాండ్ బ్రిడ్జి లు పునర్ నిర్మించటం వర్తక వాణిద్యాల పురోగతికి భారత నాగరికతా విస్తరణకు ఎంతో మేలు చేస్తుందనే ఉద్దేశ్యంతో సే రామ సేతు పునర్ నిర్మాణము కావాలని ప్రభుత్వ పెద్దలు కోరుకుంటారు . అంతే కానీ రామాయణం నిజమని రుజువు చేయాలనీ కాదు . చేయకూడదు అని కూడా కాదు

రచన సేకరణ వివరణ వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

6.ఆలు మగలు **18-01-26**

పప్పు శాస్త్రీ జీ ..అనే పేరిట 16.11.18 posting ఐన కథ
{ ఇందులో భర్త కేరెక్టర్ వేసింది పప్పు శాస్త్రి - మరియూ భార్య కేరెక్టర్ వేసింది సుందరి }
ఆలూ మొగలు ఎక్కడికనో బయలు దేరారు . ఎక్కడికో కాదు . ఆయన తరుపువారు ఏదో ఫంక్షన్ ఉందని పిలిస్తే అక్కడి కని బయలు దేరారు . ఆ ఫంక్షన్ కి వెళ్ళటం ఆమెకు ఇష్టం లేదు . కాబట్టి ఇరుగు పొరుగు వారికి ఏమీ తెలియనివ్వకుండా బయలు దేరింది . అందువల్ల ఇరుగుపొరుగు వారు– "ఆలూ మొగలు ఎక్కడికనో బయలు దేరారు" అనుకున్నారు .

తనకు తన చీరకి , చీరకి జాకెట్టుకి ,జాకెట్ కు జుట్టుకు , చీరకి చెప్పులకీ , చెప్పులకి చెవులీలకి కి ,మొత్తం మీద- తనకు తన భర్తకు ఇవ్వాళా ఏమి మ్యాచింగ్ జరగ లేదని అనుమాన పడుతూనే ఆమె బయలుదేరింది . దారిలో ఒకరిద్దరు , తమను తేరిపారా చూసారన్న అనుమానం తగిలి - తనకు తన భర్తకు ఏమీ జోడీ అవ్వలేదని ఆయనే కొంచెం బాగున్నట్లున్నాడని జనం అనుకుంటారని సుందరి కంఫర్మ్ చేసుకుంది .

ఇలాంటప్పుడు ఏమిచేయాలో ఆమెకు తెలుసును . అందువల్ల " మీరెలాంటి చీర కొన్నారో చూడండి "అని భర్త మీద రుస రుస లాడింది.

" నీకు చీరలు నేనెప్పుడు కొనిచ్చానే .. నీతో ఎప్పుడైనా షాపుకొచ్చానా?

" ఆలా అంటారేమిటండి .. ఎవరితో నన్నాచెప్పుకొనే టపుడు మా అయన కొనిచ్చిన చీర అని చెబుతానా లేదా "

" అవును చెపుతావు "

" అంటే మీరు డబ్బిచ్చి నన్ను కొనుక్కో మన్న చీర మీరు కొనిచ్చినట్లే కాదా ?"
" కాదు "
" కాదు అంటే ఏంటి ? ఎవడో కొనిపెడితే కట్టుకున్నాననా అర్ధం ?

" సరే నేనే కొన్నాను "

" సరే అనగానే సరిపోదు . మీరు కొన్న ఈ చీర కట్టు కొని ఈ రోడ్డు మీదకు వచ్చాను చూడండి .. అందుకు నన్ను నేను చెప్పుతో కొట్టు కోవాలి . నేనంటే మీకు గిట్టదు .. దాని నెవత్తినో మనసులో పెట్టుకొని నాకిలాంటి చీర కొన్నారు .. పదండి వెనక్కి ఇంటికి వెళ్లి పోదాం .. "

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

5. పిటీషన్ పెట్టిన ప్రమీల **16-01-26**

ప్రమీలార్జునీయం సినిమా చూసారుగా ? అందులోని ప్రమీల ఈ మధ్య కాలంలో పోరుమామిళ్ళ అనే గ్రామంలో పుట్టింది . ఆమెకు కాస్త ముందు చూపు కలగగానే తన దైన పోరు బాటను తొక్కి గావురిమెంటోళ్ళకి ఇట్లా పిటీషన్ వేసింది .

అయ్యా .. పీఎం గారో– సీఎం గారో .. కలెక్ట్రీ గారో ..
మీరు మా స్త్రీల కోసం ఎన్నో చేస్తున్నారు . అన్నీ ఫ్రీగా ఇస్తున్నారు . మేము అట్టే ఖర్చు లేకుండా పెరిగి పెద్ద అవుతున్నాము . మీ పుణ్యాన సంపాదిస్తున్నాము కూడా . మా ఊరి బాపులు అనగా మా తండ్రి లాంటి వాళ్ళు ఫ్రీ గా పెరిగే అమ్మాయిలకి ఇంపార్టెన్స్ ఇచ్చి- అబ్బాయిలని కనటం మానేస్తున్నారు . మీరు ఆడ పిల్లల కు ఫ్రీగా ఇచ్చిందంతా – మోగా పిల్లకాయల అకౌంట్ లో నుంచీ రాలగొడుతున్నారేమో ? మొగపిల్ల కాయల చదువు ఖర్చుకు దడిచి మా ఊరి అమ్మనాయన లు - పోరగాళ్ళని గొడ్లకాడి బుడ్డోళ్లను చేస్తున్నారు ..గోర్లు కాపిస్తునారు . ఇట్లా గైతే మాకు మంచి మంచి గొప్ప మొగుళ్ళు ఎక్కడినుండి వస్తారు ? ఎట్లా వస్తారు ? మేము నోచినా వ్రతాలు నోములు

ఏమవ్వాలే ? శ్రావణ మాసాలు ఏమవ్వాలే ? మంచి మొగుళ్ళు లేక పోయాక మంచి మంచి, కంచి పట్టు చీరలు మాకెందుకు ? బంగారాలేందుకు ? మాకు మంచి మొగ్గుళ్ళు లేకపోతే ఇలాంటివి ఎన్నో ? ఇలాంటివి ఎన్నో అన్నీ అలోచించి, ఏలిన వారు నిర్ణయం గైకొనాలని కోరుతున్నాము. 45 రోజులలో సమాధానము రాని ఎడల విప్లవ పంధా తొక్కేద ము . –ఇట్లు పోరుమామిళ్ల ప్రమీల . మరియూ మిత్ర బృందం వేయిమందిమీ - ఆధార్ జేరాక్సలపై సంతకాలతో

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి కల్పిత కధ

4.అష్టా చెమ్మా హాస్పిటల్ **19-12-25**

మా అమరావతిలోని సాక్షి రంగారావు గారు సరదా సరదా డాక్టర్ గారని ఇంతకు మునుపే చెప్పాను .కానీ మీరు మర్చి పోయారు .కాబట్టి ఎప్పుడు చెప్పారు అన్నట్లు అలా పేస్ పెట్టారు .

అయన హాస్పిటల్ లో రద్దీ ఎక్కువ . ఫీజు పాతిక . ఓ ఐదు తగ్గిందంటే సరే అని తల ఊపి ఆ ఐదు -లేనందుకు ఓ ఇంజక్షన్ పొడుస్తారు .
ఆ హాస్పిటల్ నాలుగంతస్తుల భవనం . మొదటి భవనంలో రిసెప్షన్ ఏరియాలో బల్లలు , వాటిచుట్టూ నాలుగు కుర్చీలు ఉంటాయి . అక్కడ కూర్చున్న వారు అష్టా చెమ్మా ఆడి గెలిచాక వెళ్లి డాక్టర్ గారి గదిముందున్నా కుర్చీలలో కూచోవాలి . వెయిటింగ్ వచ్చిందని నర్సుల మీద అరిచే వారిని కంట్రోల్ చేయటానికి ఈ ఏర్పాటు చేశారు . అష్టా చెమ్మలో మీ లక్కు కలిసి రాక మీరు గెలవ లేదు అనుకుంటే దానికి వారేమి చేస్తారు ? .

రొండో ఫ్లోర్ లో ఎక్సరే విభాగం వుంది . అక్కడ వైకుంఠ పాళీ ఆట వుంది . పాముల నోట్లో పడుతూ లేస్తూ నిచ్చెనలూ ఎక్కుతూ టాప్ మోస్ట్ కి చేరగానే - వారికి చేయాల్సిన ఎక్సరే నో - బ్లడ్ టెస్టునో వెంటనే చేసేస్తారు . అప్పటికి లైనులో ఎంతమంది వున్నా కాదని ముందు మీకే ఎక్సరే తీస్తారు

మూడో ఫ్లోర్ మొగవారి స్పెషల్ . అక్కడ చెస్ ఆట వుంది . ఆటలో చెక్ చెప్పించుకున్న వారికి ముందుగా డాక్టర్ గారి అపాయింట్మెంట్ ఇస్తారు . ఓపిక లేక సత్తువ లేక ఎత్తులు వేయలేక పోయాడనే జాలి కొద్దీ ఇట్లా ఇస్తారు . చెక్ చెప్పిన వారిని , అందరికన్నా చివరి బ్యాచ్ లో చేసి వారికి బీ పీ బిళ్ళల పవర్ తగ్గించి , పంపుతారు . ఆ బిల్లాని ఆల్మోస్ట్ నిల్ చేసినా చేస్తారు . మీకు బీపీపీ ఉంటే అంత ఓర్పుగా అట ఆడలేరు అన్నది ఇక్కడి లాజిక్ .

ఇక అంతస్థు నాలుగు రెగ్యులర్ పేషేంట్స్ అందరి కోసం . అక్కడ పేకాట ఉంటుంది . ఆడా మోగా లో ఎవరైనా సరే , ఎంత సేపైనా సరే మాకేం పర్లేదు అనుకున్న వాళ్ళు ఇక్కడ కూచో వాలి . పేషంట్ల ప్రవాహం మధ్య , డాక్టర్ సాక్షి రంగారావు గారు ఎప్పుడో ఒకప్పుడు ఈ ఆటను సి సి కెమెరాలో చూస్తూ రిలాక్స్ అవుతూ ఉంటాడు . రిలాక్స్ అవగానే, ఓ అరగంట పాటు పేకాట టేబుల్సు దెగ్గరికి వచ్చి అక్కడ వున్నా వారిని అక్కడి కక్కడే చూసి పంపిస్తాడు .వీలైతే ఏదన్నా జోకు కూడా చెప్తాడు . కలిసి కూచొని కాఫీ కూడా తాగుతాడు.

ఐదో అంతస్థు కడతాడు అంటున్నారు . అది యూత్ పేషేంట్స్ కోసమట . కడితే అందులో కబడీ ఆట వుంటుందని ఊరి వారి ఊహలు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

3.రొండు గదుల మధ్య .. 18-12-25

సంజనా మూర్తి కాఫీ తాగి , తానాలు గట్రా చేసి, ఆఫీస్ కి అని తయారై - అట్లా పడి బెడ్ మీద దొర్లుతున్నాడు ." ఏమండీ ఇలారండి " అని వంటగదిలోనుండి విని పించింది. మన మూర్తికి అప్పటిదాకా వేగుతున్న పూరీల వాసనా , దుంపలకూరలో తిరగమోత వేసిన సౌండ్ వినపడి వున్నాయి . అందుకని సంకోచము లేకుండా ఆ గదిలోకి వెళ్లి "ఇలాతే " అన్నట్లు చేయి చాపాడు .

ఆమె అంటే ఆ సంజన నూనెలో బాగా కాలివున్న అప్పాల పుల్లతో మన మూర్తి అరచేతిలో ఒక వాత పెట్టింది.

మనవాడికి పెళ్ళాము అంటే చాల పిచ్చి వుంది . అతడి అసలు పేరు కృష్ణ మూర్తి ." నాకు రాధా కృష్ణ మూర్తి అని ఎందుకు పేరెట్టాలేదు? రాధలేకుండా కృషుడు ఎలావుంటాడు? అని తల్లి తండ్రులను విమర్శలాడి - చివరికి సంజన అనే అమ్మడిని పెళ్ళాడి తనపేరు తుడిపేసుకొని, సంజనా మూర్తి అని పేరు పెట్టుకుని స్వయంభూ మూర్తి అయి వెలిసినాడు . దీన్ని బట్టి అతనికి పెండ్లము అంటే ఎంత ప్రేమనో మనకు తెలిసి పోయింది .

అందువల్ల పెండ్లాము మీద ప్రేమ కొద్దీ " పొరపాటున వాత పెట్టావా ? లేక నా తప్పు ఉందనే వాతపెట్టావా ? ఈ రొండూ కాక పోతే నేను నిన్నూరుకోను . రాత్రికి నీ పని పట్టుడే " అని అతి బిగువున చిరునవ్వున అడిగాడు .

"వారం రోజులనుండీ, రాత్రిళ్ళు , మీరు చేస్తున్న అండర్ పెరఫార్మెన్సు కారణంగా ఈ వాత వేసాను ఏ కారణమూ లేకుండా కాదు " అని ఆమె అన్నది . కఠినంగా నే అన్నది . కరుణ లేకుండానే అన్నది . కొంటె నవ్వులు నవ్వకుండా నే అన్నది

ఆ సాయంత్రం సంజన మూర్తి మామూలు కన్నా లేటుగా ఇంటికి వచ్చాడు . తిన్నాడు . టీవీ చూస్తున్నాడు ." ఏమండీ ఇక రండి . ఎంతసేపు అలాగా ?" ఆమె బెడ్ రూము లోనుండి పిలిచింది.

మూర్తి ఉలకలేదు పలక లేదు.రెండు గదుల మధ్య అంటే బెడ్డు రూమ్ మరియూ కిచెన్ రూమ్ మధ్యలో ఉన్న సెంటర్ రూమ్ లో లేదా మెయిన్ హాల్ లో ని సోఫాలో మూర్తి ఫిక్స్ అయి పోయాడు . ఆనాటి నుండీ మూర్తి రెండు రూముల మధ్యనే వున్నాడు . ఇవాళ ఉదయం వాత బారిన పడ్డాక అతని లో మంచి పరివర్తన వచ్చిందని - మనము తెలుసుకోవాలే .

రెండు గదుల మధ్య గల గదులు మొగవారి పడక గదులు కాక తప్పవు . అందుకని మొగవారు ఒక ఇల్లు కట్టే టపుడు ఈ రెండుగదుల మధ్య గదిలోనే ఫ్రిజ్యు పెట్టుకోవాటానికి - పెద్ద టీవీ పెట్టుకోవటానికి - ఏసీ పెట్టుకోవటానికి ఏర్పాట్లు చేయించుకొని వుండాలి . "నువ్వే ఇటురా అని పెండ్లాము తో అంటూ వుండాలే . అంతే గాని ఆమె వస్తదా? లేదా? అనేదానితో మనకు అనవసరం .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

2.లిటిల్ హార్ట్స్   17-12-25

"ఆ రెండు లిటిల్ హెర్ట్స్ ఇస్తావా ?" అని ఆ దుకాణం లోని పద్మావతి ని అడిగాను . ఏవో కొని ఐదొందలు ఇవ్వగా ఆమె నాకు ఓ ఫది రూపాయలు తిరుగు ఇవ్వాల్సి వచ్చింది .ఆ ఫదికి గానూ అక్కడ టేబుల్ పెట్టిన ఆ రెండు లిటిల్ హార్ట్స్పాకెట్స్ ఇస్తావా అని నేను అడిగినట్లు . అలా ఎందుకు అడిగాను అంటే ఆ పాకెట్స్ తప్ప వేరేవి ఏమీ కనపడలేదు . ఐపోయి నట్లున్నాయి . ఆ ఉన్న రెండు ప్యాకెట్లలో ఎదో డామేజీ వుంది అని అట్లా పెట్టిందా ? ఈమె తన షాప్ లో డామేజీ సరుకు అమ్మదు   కదా అని అలోచించి, ఆ పేకెట్లు అట్లా ఎందుకు పెట్టిందో తెలుసుకోవాలని అట్లా అడిగాను . చూసారుగా ఇందులో నా తప్పేమీ లేదు లేదు నా తుంటరి తనమేమీ కూడా లేదు . ఎందుకు లేదూ ?అంటే నేను పరమ పవిత్ర పావన మూర్తిని కాబట్టిలేదు .

'ఏమిటండీ మీ మాటలు ఎప్పుడూ నా దగ్గరకు వచ్చే వారని వూరుకుంటున్నాను . ఇట్లా అన్నందుకు తన్న మంటారా ? ఇందాక వచ్చిన వాడు కూడా ఇట్లాగే కూశాడు . వాడ్ని తన్ని పంపించాను " అని రుసరుసలాడి జారిన పైట సర్దుకుంది . ఆమెకు నాకు మధ్య మీకు తెలీని ఎదో చనువుంది . అందుకని అట్లా అన్నది .తంతాను అనే మాట అయితే అన్నదే కానీ అందులో చెక్కెర పాలు తొంభై పర్సెంటు వున్నది .

" నేను బ్రిటానియా వారి ఆ లిటిల్ హార్ట్ పాకెట్స్ అడిగాను . నువ్వేమనుకున్నావో మరి ?యాజ్ యాన్ ఎక్స్పర్ట్ గా నేను చెప్పేది ఏమిటంటే లిటిల్ హార్ట్స్ కి వుండే అందం , చందం, సొగసు సోయగం చలిపేంద్రం లిటిల్ హార్ట్స్ కి ఉంటుంది . నేను వాటిని విమర్శిస్తూ ఎదో అన్నానని చిన్నబోయి ఇలా కోపం చేసుకోకు "

" వూ సర్లెండి మంచి మాటాలు ఎప్పుడు చెప్పారు ?' అన్నది మధుర వాణి తో .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

1.డాక్టర్ గారి సరదా

మా డాక్టర్ గారు నాకు మళ్ళీకొన్ని మందులు యాడ్ చేశారు . ఆయనకు నాకు స్నేహం వుంది . ఇప్పుడు మూడు పూటలకూ కలిపి ముప్పై మందులు అయినవి . అందుకని " మీరు ఎన్ని మందులిచ్చినా పోయే మా ప్రాణాలు పోక మానవు గా " అన్నాను సరదాగా .

" మేము ఇన్ని మందులు ఇచ్చి ఇన్ని కట్టడులు చ్చేస్తూ ఉంటే ఆయన ఎటునుండి ఎటు వచ్చి మీ జీవుడిని తన్నుకు పోతున్నాడో చూద్దామనే సరదా కొద్దీ మేము వమందులు రాస్తాము .ఈ సరదా ఎక్కువైనా కొద్దీ నీ డాక్టర్ స్పెషలిస్ట్ అవుతాడు . చక్కగా వైద్యం చేయిస్తే ఈయన ప్రాణాలు ఎట్లా పోతావో చూద్దాము అనే సరదా కొద్దీసే మీ వాళ్ళు మిమ్మల్ని హాస్పిటల్ కి తీసుకువస్తారు .ఇన్ని మందులు మింగినపుడు అవెట్లా పోతాయో చూద్దాము అనే సరదా కొద్దీ సే నేనిచ్చిన అన్ని మందులూ మింగుతారు. రోగికి -వైద్యునికీ మధ్య ఈ సరదా లేకపోతే వైద్య రంగమే లేదు . డిటెక్టివ్ నవలలో ని డిటెక్టివ్ కన్నా ముందే హంతకుడిని పెట్టాలన్న సరదాకొద్దీ మీరు డిటెక్టివ్ నావలు చదివినట్లు - హంతకుడు వచ్చి మిమ్మల్ని హంతం చేయటానికి ముందే ఆ

హంతకుడిని పట్టుకోవాలనే సరదా మాకుంటుంది . కానీ ఆ సరదా తీరేట్లు లేదు ." అని అయన అన్నాడు . అయ్యన పేరు సాక్షి రంగారావు . మా అమరావతిలో వుంటారు

వారణాసి ఉమా శ్రీరామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ



Writer at the age of about 55 or so



Writer with his son and grand son on 15-02-26 on the eve of mahasivaratri at pondugula sivalayam